క్లుప్తంగా

సీఐ గిరిబాబుకు సన్మానం


సీఐని సన్మానిస్తున్న రామారావు

వరికుంటపాడు: ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవల ప్రసంశా పత్రాన్ని అందుకున్న ఉదయగిరి సీఐ వేల్పుల గిరిబాబును బుధవారం వరికుంటపాడు స్టేషన్లో ఉదయగిరి మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావు ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఇంకా మరిన్ని ఉత్తమ సేలందించి భవిష్యత్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

వైఎస్సార్‌సీపీ నేతల పరామర్శ


నివాళులర్పిస్తున్న నాయకులు

వరికుంటపాడు: మండలంలోని తూర్పుబోయమడుగులకు చెందిన మాజీ రేషన్ డీలర్ గొల్లపల్లి కొండయ్య మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఆంద్రా బాలగురవారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు కామేపల్లి వెంకటరత్నం, మాజీ మండల కన్వీనర్ గంగవరపు పుల్లయ్య బుధవారం గ్రామానికి చేరుకుని కొండయ్య మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు.

14, 15 తేదీల్లో ధ్యానంపై వర్క్‌షాప్


ధ్యానంపై అవగాహన కల్పిస్తున్న మాస్టర్లు

కలిగిరి: వింజమూరులోని వశిష్ఠ పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రంలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే మహాజ్ఞానం వర్క్‌షాపునకు ప్రజలు హాజరు కావాలని పిరమిడ్ మాస్టర్ బి.వెంకటేశ్వర్లు తెలిపారు. కలిగిరి, కృష్ణారెడ్డిపాళెం, చిన్న అన్నలూరు, తెల్లపాడు, నాగిరెడ్డిపాళెం, వీర్నకొల్లు గ్రామాల్లో బుధవారం ఆహ్వాన పత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధ్యానంతో శారీరక, మానసిక, సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక సమస్యలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు రాధా, కృష్ణవేణి, నాగరత్నం, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనుల ప్రారంభం

చేజర్ల (సోమశిల): అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి బిట్-1లో సిమెంట్ రోడ్డు పనులను ఎంపీపీ సంపూర్ణమ్మ బుధవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వంలో ఇచ్చిన హామీ మేరకు రూ.10 లక్షలతో పనులు ప్రారంభించామన్నారు. ఈ నిధులతో ఎస్సీ, ఎస్టీ కాలనీల సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కృష్ణారెడ్డి, నాయకులు భాస్కరరెడ్డి, సుబ్బారెడ్డి, ఎస్.ధాని, పూర్ణచంద్ర పాల్గొన్నారు.

రేపు లేగదూడల ర్యాలీ

ఆత్మకూరురూరల్:(మర్రిపాడు): మర్రిపాడులోని పశుసంవర్ధక శాఖ కార్యాలయం వద్ద శుక్రవారం లేగదూడల ర్యాలీ నిర్వహిస్తున్నామని మర్రిపాడు వెటర్నరీ ఏడీ డాక్టర్ గురుజయంతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మర్రిపాడు సబ్ డివిజన్ పరిధిలోని పశుపోషకులు తమ దూడలను తీసుకుని కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను అనుసరించి మేలు జాతి దూడల రైతులకు బహుమతులు పంపిణీ చేస్తామని తెలిపారు.

రేపటి నుంచి సింహపురి సేంద్రియ మేళా

సంగం: ఈ నెల 13, 14, 15 తేదీల్లో నెల్లూరు వీఆర్‌సీ గ్రౌండ్‌లో జరిగే సింహపురి సేంద్రియ మేళాను రైతులు విజయవంతం చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ అఖిల భారత కార్యవర్గ సభ్యులు కుమారస్వామి అన్నారు. బుధవారం వారు విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రియ విధానంలో పండించిన పంటను ఈ మేళాలో అమ్ముకునే వెసులుబాటు కల్పించామన్నారు. జిల్లా కిసాన్ సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి రక్ష

ఆత్మకూరురూరల్: ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పేద, ధనిక తేడా లేకుండా ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తుందని ఆత్మకూరు ఆర్డీఓ సాధు కరుణకుమారి అన్నారు. మండలంలోని వాశిలిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్షలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ చెలిక రమాదేవి, ఉప సర్పంచ్ పద్మానాయుడు, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజామస్తాన్, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, ఈఓఆర్‌డి ఉషారాణి, ఏఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మధ్యనే ప్రజాప్రతినిధుల జీవితాలు

• ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి


జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే, చిత్రంలో ఆయన సతీమణి ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ తాళ్లూరు స్వరూపరాణి, ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు తదితరులు

కావలి: రాజకీయ వ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చాలా పెద్ద మార్పు తీసుకువచ్చారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ప్రజాప్రతినిధులంటే ఐదేళ్లకొకసారి ప్రజల మధ్యకు వచ్చి ఓట్లు అడగడం తప్ప.. మిగతా కాలమంతా ప్రజలకు అందుబాటులో లేరన్నారు. తమ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ అను నిత్యం ప్రజల మధ్యనే ఉండేలా చేశారన్నారు. దీంతో తాము నిత్యం ప్రజల మధ్యనే తిరుగుతూ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని పొందామన్నారు. బుధవారం దగదర్తిలో ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. కరోనా వంటి విపత్తు సమయంలో కూడా అందర్నీ ఇళ్లల్లోనే ఉండి ప్రాణాలు కాపాడుకోవాలని చెప్పిన జగనన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలను మాత్రం బయటకు వెళ్లి ప్రజలను శక్తి మేరకు అన్ని రకాలుగా ఆదుకోవడానికి అండగా ఉండాలని, ప్రజల మధ్యనే ఉండి ధైర్యం చెప్పాలని చేశారని గుర్తు చేశారు. అప్పట్లో ఏ ఒక్క రాజకీయ పార్టీ నాయకుడు కూడా ప్రాణ భయంతో ఇల్లు విడిచి బయటకు రావడానికి ధైర్యం చేయలేకపోయారని, కానీ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అవసరమైన సేవలు అందించారన్నారు. ఇక వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, గడప గడపకు మన ప్రభుత్వం తదితర కార్యక్రమాలతో ప్రజల మధ్యలోనే ఉంటున్నామన్నారు. ప్రసుత్తం జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వచ్చే నెల 10వ తేదీ వరకు కొనసాగుతోందన్నారు. ఈ నెల 26 నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నిరుపేద వర్గాలతో 'సామాజిక న్యాయ యాత్ర' పేరుతో బస్సు యాత్ర ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ 52 నెలల కాలంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విధంగా సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా, రాష్ట్రం గతంలో ఎప్పుడూ చూడని విధంగా మొట్ట మొదటిసారిగా అవినీతికి ఏ మాత్రం తావులేకుండా, లంచాలకు, వివక్షకు చోటు లేకుండా గొప్ప విప్లవాత్మక మార్పులతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన విషయాలను బస్సు యాత్ర ద్వారా తెలియజేయనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలని చెప్పేందుకు 'వై ఏపీ నీడ్స్ జగన్' ప్రజలందరి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేయడానికి, ప్రజలకు మరింత మంచి చేయడానికి, కొనసాగాల్సిన అవసరాన్ని వివరించనున్నట్లు తెలిపారు. నవంబరు 1వ తేదీ నుంచి డిసెంబరు 10 వరకు జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేతో పాటు దగదర్తి ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు, జెడ్పీటీసీ తాళ్లూరు స్వరూపరాణి తదితరులు న్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికి ఆదర్శం


రక్త పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

దేశంలో ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయలేని అనూహ్యమైన పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. దగదర్తి మండలం వెలుపోడులో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఆరోగ్యశ్రీలో కూడా గతంలో కంటే ఎక్కువ వ్యాధులకు చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. రాష్ట్రంలో 17 వైద్య కళాశాల ఏర్పాటు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. జగనన్న సురక్ష ద్వారా స్పెషలిస్ట్ వైద్యులు గ్రామాలకే తరలివచ్చి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందివ్వడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ప్రదాత దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి మాదిరిగానే ప్రజల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న ప్రాధాన్యత ఇచ్చారన్నారు.ఏ కుటుంబంలో ఎటువంటి అనారోగ్య బాధితులు ఉన్నారో గుర్తించి ట్రీట్‌మెంట్ ఇవ్వడంతో పాటు వారు ఆరోగ్యంగా తిరిగి వచ్చే వరకు ఫాలోఅప్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి, ఎంపీపీ, జెడ్పీటీసీ దంపతులు తాళ్లూరు ప్రసాద్ నాయుడు, స్వరూపరాణి ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బంది, ప్రజలతో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అక్కడి వైద్యులతో మాట్లాడి, శిబిరానికి విచ్చేసిన ప్రజలకు అందిస్తున్న వైద్య పరీక్షలను, అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మనోజమ్మ, ఉప ఎంపీపీ తిరుపతి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిశేషయ్య, ఆత్మకూరు గిరి నాయుడు, వివేక్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి


అన్నవరంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందిస్తున్న రాజగోపాల్‌రెడ్డి

• ఇంటింటా సంక్షేమ సంబరం
• సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి

జలదంకి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేద ప్రజల అభ్యున్నతి సాధ్యమని, ఆయన అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఇంటింటా సంబరాలు చేసుకుంటున్నారని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని అన్నవరం, దాసరి అగ్రహారం గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజగోపాల్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి అమ్మా, తల్లీ, అన్నా, అక్కా, చెల్లి, అవ్వా, తాతా అంటూ ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ సంక్షేమ బుక్‌లెట్‌ను అందించారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఆయన దృష్టికి తీసుకురావడంతో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దాసరి అగ్రహారంలో ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. భోజనం రుచిగా ఉందా అని అడుగుతూ వారి వద్ద ముద్దలు పెట్టించుకుని తిని వారితో ముచ్చటించారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా రాజకీయ నాయకుల చుట్టూ తిరగకుండా సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. జగనన్న కాలనీలు, పక్కాఇళ్లు, అమ్మఒడి, ఆర్థిక భరోసా, సామాజిక పింఛన్లు, తదితర పథకాలతో పాటు రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాతలకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన తదితర పథకాలతో పేదింటి పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. గడపగడప కార్యక్రమంలో ప్రజలు చెప్పిన మౌలిక వసతుల కల్పనకు ఒక్కో సచివాలయానికి రూ. 20 లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించి మళ్లీ సీఎంను చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, జెడ్పీటీసీ మేదరమెట్ల శివలీల, ఎంపీడీఓ శ్రీధర్‌బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, తమ్మినేని సతీష్‌నాయుడు, కొర్శిపాటి రామిరెడ్డి, సురె వెంకటశేషారెడ్డి, చేజర్ల హరిబాబురెడ్డి, బోడిమండ్ల కృష్ణారెడ్డి, గుమ్మడి రమేష్, ఆలూరు లక్ష్మీనరసారెడ్డి, వంటేరు లక్ష్మీనరసారెడ్డి, చేరెడ్డి మస్తాన్‌రెడ్డి సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం


జలదంకిలో గర్భిణులకు పౌష్టికాహార కిట్లు అందిస్తున్న రాజగోపాల్‌రెడ్డి, ఆర్డీఓ శీనానాయక్

జలదంకి: ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జలదంకి సచివాలయం వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించారు. రాజగోపాల్‌రెడ్డి ఈ శిబిరాన్ని సందర్శించి అందుతున్న సేవల గురించి రోగులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదల ఆర్యోగంపై ముఖ్యమంత్రి శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. కావలి ఆర్డీఓ శీనానాయక్, తహసీల్దార్ పద్మావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సొంతింటి కలను సాకారం చేసుకోండి


శంకుస్థాపనలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

చేజర్ల (సోమశిల): గృహాలు మంజూరైన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలను ప్రారంభించి సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మడపల్లి ఎస్సీ కాలనీలో గృహ నిర్మాణాలకు శంకుస్థాపన నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటి స్థలాలను మంజూరు చేశారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం నుడా పరిధిలోకి రావడంతో 15 వేల గృహాలు మంజూరయ్యాయన్నారు. మడపల్లి సచివాలయ పరిధిలో నూతనంగా 133 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలు మంజూరయ్యాయని, వారిలో 90 మంది గృహ నిర్మాణాలు చేసుకునేందుకు అర్హత సాధించారన్నారు. అర్హత కలిగిన వారు గృహాల కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వారికి మంజూరు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ గృహ నిర్మాణాలను త్వరగా ప్రారంభించాలన్నారు.

స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలి

కావలి: నిబంధనలు పాటించకుండా నడుపుతున్న విద్యాసంస్థల స్కూల్ బస్సులపై రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ కావలి బాగ్ కన్వీనర్ శెట్టిపల్లి త్రినాథ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బస్సుల్లో నిబంధనలను పాటించకుండా పరిమితికి మించి అధిక సంఖ్యలో విద్యార్థులు ఎక్కించుకొని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల స్కూల్ బస్సులపై సంబంధిత రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆత్మకూరు: ప్రభుత్వ నిబంధనల పాటించకుండా ఇష్టారాజ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక లోడ్‌తో పాఠశాల వ్యాన్‌లను తిప్పుతున్నారని సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఆత్మకూరు భాగ్ కన్వీనర్ ప్రవీణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ప్రైవేట్ పాఠశాలల వాహనాలు ప్రమాదాలకు గురై కొందరు విద్యార్థులు గాయాలపాలైన ఘటనలు ఉన్నాయన్నారు.

ఆహార భద్రతశాఖ ప్రతినిధులమని వసూళ్లు


దుకాణం వద్ద సంస్థ ప్రతినిధులు

ఉదయగిరి: ఆహార భద్రతశాఖ ప్రతినిధులమంటూ ఇద్దరు వ్యక్తులు బుధవారం ఉదయగిరిలోని కొంత మంది దుకాణాల యజమానుల నుంచి నగదు వసూళ్లు చేశారు. ఓ స్వచ్ఛంద సంస్థకు చెందిన ఇద్దరు ఉదయగిరికి వచ్చి తాము ఆహార భద్రతశాఖ ప్రతినిధులమని, ఇందుకు సంబంధించి నిబంధనలు సూచించడంతో పాటు శిక్షణ ఇస్తామని వ్యాపారులకు చెప్పారు. అందుకు ఒక్కో వ్యాపారస్తుడు రూ.2,450 నగదు చెల్లించాలని సూచించారు. అనుమానం వచ్చిన వ్యాపారస్తులు మీడియాకు సమాచారం అందించారు. మీడియా వారిని ప్రశ్నించగా ఓ ధ్రువపత్రాన్ని చూపించారు. ఈ విషయమై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావును సంప్రదించగా ఆహార భద్రత విషయాలపై వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు అనుమతి ఇచ్చిన ప్రతినిధులే అని, అయితే ఉచితంగా అవగాహన కల్పించాల్సి ఉందని, వసూళ్లు చేయడం నేరమన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష మెగా క్యాంప్

ఆత్మకూరు: పట్టణంలోని అర్బన్ హెల్త్ కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా శిబిరాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో వైద్యశిబిరం ప్రారంభిస్తారన్నారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే 'ఆహా' క్యాంటీన్‌ను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని తెలిపారు. తదుపరి అర్బన్ మార్కెట్‌ను ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధి ట్రైలర్ మాత్రమే


మడపల్లిలో లబ్ధిదారు మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

• ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

చేజర్ల (సోమశిల): రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచి ప్రతి కుటుంబాన్ని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమించారని, ఇప్పటి వరకు అందజేసిన ప్రజా సంక్షేమం, చేపట్టిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమేనని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. బుధవారం చేజర్ల మండలం మడపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గ్రామంలోని కోదండరామాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి వివరించారు. గ్రామ ప్రజలు తెలిపిన సమస్యలను అధికారులకు వివరించి సత్వరమే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామంలో తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు ఎమ్మెల్యేలను కోరారు. 2024 సాధారణ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఏ ఒక్క స్థానం కూడా గెలవలేదన్నారు. సచివాలయం, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి గ్రామాల నుంచే స్వపరిపాలన అందించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, సచివాలయాల ద్వారా గ్రామాల్లోనే అన్ని రకాల సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి క్యాంపులు నిర్వహించి వేలాది రూపాయల ఖర్చయ్యే వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారన్నారు. గతంలో ప్రతిపక్ష పార్టీలు నాలుగేళ్ల పాటు సంక్షేమాన్ని విస్మరించి ఆఖరి ఏడాదిలో మహిళలకు పసుపు, కుంకుమ పేరుతో రూ.10 వేలు చేతిలో పెట్టి మోసం చేశారన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని తొలిరోజు నుంచే నెరవేర్చుకుంటూ వచ్చారని, ప్రజల మద్దతుతో మరింత సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో 175కు175 స్థానాలు గెలుస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని మడపల్లి మాజీ సర్పంచ్ బాలకృష్ణారెడ్డి తన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పార్థసారథి, ఎంపీపీ విజయభాస్కరరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసులునాయుడు, సర్పంచ్ వెంకటమ్మ, వైస్ సర్పంచ్ కొండారెడ్డి, మడపల్లి మాజీ సర్పంచ్ బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ భారతి, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు రామ్మోహన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బాలగంగాధర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వీరరాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోలంరెడ్డి చంద్రశేఖరరెడ్డి, నాయకులు భాస్కరరెడ్డి, వెంకటసుబ్బయ్య, సుందరరామిరెడ్డి, చిరంజీవిరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని అరికడదాం


జనపనార బ్యాగులతో ధరణి సేవా సమితి సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది

సంగం: ప్లాస్టిక్ వినియోగంతో భూమి విషతుల్యమవుతుందని, ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడేందుకు సహకరించాలని ధరణి సేవా సమితి సభ్యులు పిలుపునిచ్చారు. బుధవారం సంగంలోని జీబీకెఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జనపనార బ్యాగులను ఉపాధ్యాయులు, సిబ్బందికి అందజేశారు. ప్రధానోపాధ్యాయులు టీ బుజ్జయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం విషంతో సమానమని, భూమిలో ప్లాస్టిక్ అనేక వందల సంవత్సరాలు ఉండి భూగర్భ జలాలను కలుషితం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వైవీ స్వరాజ్యలక్ష్మి, ప్రవీణ్, శ్రీనివాసులరెడ్డి, అరుణ పాల్గొన్నారు.

ముగిసిన మష్కూర్ బాబా గంధ మహోత్సవం


గంధాన్ని పంచడానికి తీసుకెళుతున్న పీఠాధిపతులు

చేజర్ల (సోమశిల): అనంతసాగరంలో మస్కూర్ బాబా 13వ గంధ మహోత్సవం బుధవారం ఉదయంతో ముగిసింది. దర్గాలోని సమాధులకు గంధాన్ని పూసి ఆ గంధాన్ని భక్తులకు పంచారు. ఈ గంధ మహోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, రాజస్థాన్ నుంచి భక్తులు హాజరయ్యారు. మూడు రోజుల పాటు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదానం నిర్వహించారు. విద్యుత్ దీపాలతో దర్గా సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతులు సయ్యద్ సాని యూసఫ్ ఆలీషా ఖాదరి, సయ్యద్ మజీత్ ఆలీసా ఖాదరి, దర్గా చైర్మన్ షేక్ మీరా పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ భూమి చూపించాలని తహసీల్దార్‌కు వినతి


తహసీల్దార్‌కు విన్నవిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారి

ఉదయగిరి: దుత్తలూరు నుంచి సీతారామపురం వరకు నూతనంగా నిర్మించనున్న జాతీయ రహదారికి భూమి కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ భూములు చూపించాలంటూ బుధవారం తహసీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డికి స్థానిక అగ్నిమాపక అధికారి ఎం.చంద్రమౌళి వినతిపత్రం అందించి విన్నవించారు. రోడ్డు విస్తరణలో తమ కార్యాలయానికి సంబంధించిన సుమారు 60 సెంట్లు భూమి కోల్పోతున్నామన్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యామ్నాయ భూమి కేటాయించాలని కోరారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారులతో మాట్లాడి జాతీయ రహదారిలో భూములు కోల్పోయిన వారికి వేరే చోట భూములు ఇస్తామన్నారు.

క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా పనిచేయాలి


సింగనపల్లి నాయకుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): ప్రతి నాయకుడు, కార్యకర్త రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ చేసిన మేలును ప్రతి ఒక్కరికి వివరించి క్షేత్రస్థాయిలో వైఎస్సార్‌సీపీ ఘన విజయమే లక్ష్యంగా క్రియాశీలకంగా పనిచేయాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని తన నివాసంలో బుధవారం సింగనపల్లి, అనంతసాగరం మండలం ఆమనిచిరివెళ్ల సచివాలయాల పరిధిలోని వైఎస్సార్‌సీపీ నాయకులతో ఆయన ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాల నాయకులతో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, పార్టీ పురోభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సింగనపల్లి, ఆమనిచిరివెళ్ల సచివాలయాల పరిధిలోని గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ హైస్కూల్లో ఆజాదీకా అమృత్ మహోత్సవ్


మాట్లాడుతున్న జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షురాలు సి.శారద

కావలి: పట్టణంలోని కళుగోళమ్మపేటలో ఉన్న మున్సిపల్ హైస్కూల్లో బుధవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'ఆజాదీకా అమృత్‌మహోత్సవ్ జరిగింది. పోస్టల్‌శాఖ డిజిటల్ ఇండియాపై 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీ, అంతర్జాతీయ బాలికాదినోత్సవం నిర్వహించారు. పోస్టుమాస్టర్ ఏవీ కృష్ణయ్య, డిప్యూటీ పోస్టుమాస్టర్ ఎం జీకే సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుజాత పోటీలను పర్యవేక్షించారు. ప్రథమ బహుమతిగా రూ.25,000, ద్వితీయ బహుమతిగా రూ. 10,000, మూడో బహుమతిగా రూ.5,000 ఉంటుందన్నారు. సుకన్యా సంరక్షణ యోజన, పీపీఎఫ్ కార్యక్రమం, మహిళా సమ్మాన్ సేవా డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, సేవింగ్స్ అకౌంట్లపై అవగాహన కల్పించారు. కావలి జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షురాలు సి.శారద మాట్లాడుతూ విద్యార్థులకు పోటీతత్వం పెంచి, ప్రగతి పథంలో దూసుకుపోతున్న డిజిటల్ రంగంలో మార్పు చేర్పులను రేపటి తరమైన విద్యార్థులు అవగాహన చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. జేవీవీ ఉపాధ్యక్షుడు కల్లయ్య తదితరులు పాల్గొన్నారు.